క్లుప్తంగా

'కబ్జాకు గురైన భూమిని కాపాడాలి'



నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం గుండారం సల్లగొంది కాలనీలో 800 గజాల ప్రభుత్వ భూమిను కబ్జా చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్‌కు గ్రామస్తుడు రాజలింగం ఫిర్యాదు చేశారు. సల్లగొందిలో సర్వే నం.941లో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గుండారం మున్నూరుకాపు తర్ప నం.2 సంఘం భవనం నిర్మాణం కోసం 200 గజాల స్థలం ఇవ్వగా ఇచ్చిన స్థలం పక్కనే మరో 800 గజాల స్థలాన్ని ఆక్రమించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి



సుభాష్‌నగర్ : ఇందల్వాయి ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి అధికార దుర్వినియోగం, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్, ఎస్సీ, ఎస్టీ యూఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలయ్య, రాజన్న, సుదాం, భోజన్న డిమాండ్‌చేశారు. శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శంతన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్బన్ టీడీపీ జోన్ కమిటీలు ఏర్పాటు



ఖలీల్‌వాడి : అర్బన్ టీడీపీ జోన్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు అడ్‌హక్ కమిటీ కన్వీనర్ కోయేడి నర్సింలు తెలిపారు. సోమవారం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నర్సింలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో నర్సింలు మాట్లాడుతూ జోన్ 1, 4 బాధ్యులుగా ప్రతాప్ రెడ్డి, అంబిక సత్యనారాయణ, లవంగా రాజు, వెంకటేష్, జోన్ 2, 3 బాధ్యులుగా కల్లెడ గంగాధర్, శంకర్ ముదిరాజ్, నారా గౌడ్, సల్ల సత్యనారాయణ, హనుమంతరావు, జోన్ 5 బాధ్యులుగా షేక్ ఫెరోజ్, అశోక్ అరసపల్లి, హరీష్, అయ్యూబ్, యూసుఫ్‌లను నియమించినట్లు తెలిపారు.

'నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు'



బాల్కొండ : కేంద్రంలో మోదీ సర్కార్, రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్లు నిరుద్యోగుల ఆశలను ఆవిరి చేశాయని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మెండోరా మండలం నడిమితండాలో కాంగెరస్ పార్టీ హాథ్‌సే హాథ్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుద్యోగ యువత ఎన్నో ఆశలు పెట్టుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. చివరికి ఉపాధిహామీ పథకాన్ని ఎత్తేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంట గ్యాస్ సిలిండర్ రూ. 500కు ఇస్తామన్నారు. ఏక కాలంలో రైతులకు రుణ మాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మెండోరా, ముప్కాల్ మండలాల అధ్యక్షులు ముత్యం రెడ్డి, గంగాధర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది

- గంగాస్థాన్-1లో రోడ్లపైనే మురికినీరు
- గుంతలుగా మారిన రహదారులు
- యూజీడీ డ్రైయినేజీలు అస్తవ్యస్తం
- వాహనదారుల రాకపోకలకు అవస్థలు



రోడ్డు మధ్యలో నిలిచిపోయిన మురికినీరు



గంగస్థాన్-1లో రోడ్డుపై పడ్డ గుంతలు

ఖలీల్‌వాడి : నగరంలోని గంగాస్థాన్-1లోని మెయిన్ రోడ్డులో మురికికాలువ నీరు రోడ్డుపై ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ ఏరియాలో యూజీడీ గుంతల్లో నుంచి మునికినీరు బయటకు వచ్చి రోడ్లంతా విస్తరిస్తున్నాయి. దీంతో ఈ రోడ్డుపై వెళ్లేవాళ్లపై మురికినీరు పడి ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైనే మురికినీరు నిలిచి ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. రాత్రివేళ్లలో పలుమార్లు వాహనదారులకు మునికినీరు కనిపించక కిందపడ్డ సందర్భాలున్నాయి. ఈ రోడ్డు నుంచి నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్, హౌసింగ్‌బోర్డు, కేసీఆర్ కాలనీ, బైపాస్ రోడ్డు, న్యూ కలెక్టరేట్‌కు వెళ్లవచ్చు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై మురికినీరు నిలవకుండా చూడాలని, యూజీడీ గుంతల్లో మురికినీటిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. అలాగే డాంబర్ రోడ్లపై పడిన భారీ గుంతలను వెంటనే తొలగించాలని వారు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

ఈ రోడ్డుపై వెళ్లాలంటే మురికినీరు ఉండటంతో ఇబ్బందిగా ఉంది. వాహనాదారులు వెళ్లే సమయంలో దుస్తులపై మురికినీరు పడి ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు వెంట చాలా వాహనాలు వెళ్తుంటాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు మురికికాలువకు మరమ్మతులు చేయించాలి, గుంతలను పూడ్చి వేయించాలి. – నవీన్, గంగాస్థాన్

అటెన్షన్ ప్లీజ్..

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్..



నగరంలోని మహాలక్ష్మీనగర్ కాలనీలో రోడ్డు మధ్యలో డ్రెయినేజీపై మ్యాన్‌హోల్‌పై మూత లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. రోడ్డుమధ్యలో ఉన్న ఈ మ్యాన్‌హోల్ కారణంగా గతంలోనూ ప్రమాదాలు జరిగాయని స్థానికులు పేర్కొంటున్నారు. – నిజామాబాద్ సిటీ

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ఇనాయత్ కరీం, మున్సిపల్ ఇంజినీర్

ఫోన్ నంబర్ : 78159 57053

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఐఎఫ్‌టీయూ ప్రతినిధులు

డిచ్‌పల్లి : జీపీల్లో కొన్నేళ్లుగా పనిచేస్తున్న కారోబార్లు, వాటర్‌మెన్ ఎలక్ట్రీషియన్, సపాయి కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జేపీ గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డిచ్‌పల్లి మండలం నడిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు కు వినతిపత్రం అందజేశారు. 27న హైదరాబాద్ సుందరయ్య భవన్‌లో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును పంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు సంతోష్, రాము, కార్మికులు దాసు, దుర్గవ్వ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ పట్వారి హన్మంత్‌రెడ్డికి ఘన నివాళి



డిచ్‌పల్లి : మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం కమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి తండ్రి మాజీ పట్వారీ పి.హన్మంత్‌రెడ్డి (98) అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సోమవారం డిచ్‌పల్లి గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన అంతిమయాత్రలో టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్ లు పాల్గొన్నారు. హన్మంత్‌రెడ్డి అంత్యక్రియల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, బీఆర్ఎస్ అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, సర్పంచ్ గడ్డం రాధకిష్టారెడ్డి, పలుగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు సన్మానం





సునీతా లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న టీఎన్‌జీవో నాయకులు, మేయర్ నీతూకిరణ్ ఆధ్వర్యంలో సన్మానం

సుభాష్‌నగర్ : జిల్లాకేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డిని ఎంప్లాయిస్ జేఏసీ సోమవారం కొత్త కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. మహిళా ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావిస్తూ మహిళా ఉద్యోగుల ప్రసూతి సెలవుల పెంపు, ఉద్యోగుల హెల్త్‌కార్డు, ఐసీడీఎస్, అంగన్‌వాడీ ఉద్యోగులు, ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని కోరగా, ఆమె సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. చైర్‌పర్సన్ వెంట టీఎస్‌డబ్ల్యూసీడీసీ చైర్‌పర్సన్ ఆకుల లలిత, మేయర్ దండు నీతూకిరణ్, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్, టీఎస్‌జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, కార్యవర్గసభ్యులు, ఉద్యోగులు చిట్టి నారాయణరెడ్డి, సుమన్, అమృత్‌కుమార్, పోల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



శ్రీనగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సురేందర్

సుభాష్‌నగర్ : అకాల వర్షాలకు తడిసిపోయిన రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్‌చేశారు. సోమవారం ఈమేరకు కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రెంజల్ మండల పరిధిలోని బోర్గాంలో ఐకేపీ సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం లేదని, సొసైటీకి అప్పగించాలని రైతులు కోరుతున్నారని తెలిపారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. నాయకులు పుట్టి నాగన్న, గుమ్ముల గంగాధర్, రాజేశ్వర్, వడ్డెన్న, షేక్ నాసీర్, గోపాల్, పడాల శంకర్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం శ్రీనగర్‌లో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ఉమ్మెడ సురేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో మల్లేష్, ఏపీవో పద్మ, ఏపీఎం మహేష్, సీసీ సంతోష్, రైతులు పాల్గొన్నారు.



మంచిప్పలో..

మోపాల్‌లోని మంచిప్పలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని మంచిప్ప గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచి ఇందూరి సిద్ధార్థ సోమవారం ప్రారంభించారు. ఉప సర్పంచ్ జగదీష్, కో ఆప్షన్ అజీమ్, ఏపీఎం మోహన్, వీడీసీ అధ్యక్షుడు నవీన్, మైశయ్య, వెంకట్రాం, రైతులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి



డిచ్‌పల్లి : మండలంలోని ఘన్‌పూర్- దూస్‌గాం గ్రామాల శివారులోని బ్రహ్మవిద్యాశ్రమంలో సోమవారం జగద్గురు శంకరాచార్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పీఠాధిపతి సత్యరామనందగిరి స్వామి, నిర్మలానందగిరి స్వామి, శ్రీకృష్ణానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్‌కు అవార్డు



నిజామాబాద్ నాగారం : హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నిజామాబాద్ లయన్స్ క్లబ్‌కు మైల్‌స్టోన్ అవార్డు వచ్చింది. కార్యక్రమంలో ముఖ్య అతిథి లయన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, కౌన్సిల్ చైర్మన్ సునీల్ కుమార్, చేతుల మీదుగా క్లబ్ సభ్యులు అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ డైమండ్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనిహస్, కోశాధికారి భూషణ్ చారి తదితరులున్నారు.

నలంద హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే



నిజామాబాద్‌అర్బన్ : నగరంలోని నలంద హైస్కూల్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ చిన్నారులు ఉత్సాహంగా పై తరగతులకు వెళ్లేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పాఠశాల గౌరవాధ్యక్షులు ప్రకాశం, సెక్రెటరీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మురళి విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాల ప్రదానం



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : నగరశివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కౌట్ అండ్ గైడ్స్ ప్రవేశ ఎంపిక ధ్రువపత్రాలను హెచ్‌ఎం శ్రీకాంత్ సోమవారం ప్రదానం చేశారు. ఈనెల 10వ తేదీన 6 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు స్కౌట్ అండ్ గైడ్స్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. మొత్తం 96 మంది విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించడంతో సర్టిఫికెట్లు అందజేశామని హెచ్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ నవీన్ చారి, పీఈటీ అబ్బయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్లీనరీని సక్సెస్ చేయాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : బీఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్లీనరీకి ప్రతి కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలని, గ్రామగ్రామాన బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. సోమవారం నగరశివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం జరగబోయే ప్లీనరీ ఏర్పాట్లను బాజిరెడ్డి గోవర్ధన్ పరిశీలించారు. సభావేదిక, పార్కింగ్ స్థలం, వంటశాల, కార్యకర్తలతో సమావేశమయ్యే హాల్‌ను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ప్లీనరీని ఏర్పాటు చేశామని, ప్లీనరీలో రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్లీనరీకి అన్ని మండలాల ప్రజాప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారు మోహన్, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, నాయకులు, కోర్వ దేవేందర్, చింత శ్రీనివాస్‌రెడ్డి, మొచ్చ శ్రీనివాస్, భూమయ్య, కన్నీరాం, ముత్యం రెడ్డి, తిరుమల్, కృష్ణ, ముత్యం ఉన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

ధర్పల్లి : అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. గోవింద్‌పల్లి ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్, ధర్పల్లిలోని బంజారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ. 20 లక్షల ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే తన నివాసంలో కుల సంఘాల నాయకులకు అందజేశారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, కుల సంఘల నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని ఎల్లమ్మకుంటలో వారం రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన కిషన్ నాయక్, మీరాబాయి మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను సోమవారం ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులు కన్నీరాం, నరేష్ నాయక్, గోకుల్‌సింగ్, సరిచంద్, పరుశరాం, శ్రావణ్, తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఇందల్వాయి : గౌరారం గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే ఒడ్డెర కాలనీకి చెందిన సంపంగి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలకు సర్పంచ్ ఇమ్మడి లక్ష్మిగోపి రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. గ్రామంలో పేద కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని ఆమె తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	56,378	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)


	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	30	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	15	30
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	10	20	బీట్‌రూట్	30	50
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1- విరూపాక్ష-1.25,4.40,7.35, 10.35
స్క్రీన్-2- దసరా-1.35 7.25
ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్)-4.35 10.25
స్క్రీన్-3 - కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.45, 1.40, 4.25, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.05, 1.15, 4.25, 7.35, 10.45
స్క్రీన్-2- కిస్ కా భాయ్ కిసి కీ జాన్(హిందీ) 12.05 6.20 9.30 ; విరూపాక్ష -3.15
స్క్రీన్-3- కిస్ కా భాయ్ కిసి కీ జాన్(హిందీ) 10.40; విడుదల పార్ట్-1 -1.50
ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్) -8.10
చెంగిజ్(హిందీ)-4.55; విరూపాక్ష -10.30
స్క్రీన్-4- ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్) -11.10, 10.05 (రా); శాకుంతలం-1.30; దసరా -4.35; హలో మీరా -7.50

దేవి రావణాసుర
నటరాజ్ కిసి కా భాయ్-కిసి కీ జాన్(హిందీ)
లలితామహల్ దసరా
విజయ్ విరూపాక్ష

సమ్మేళనాలు అనుబంధాలను పెంచుతాయి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

నిజామాబాద్‌నాగారం : నిజామాబాద్ సమ్మేళనాలు నిర్వహించడం ద్వారా కార్యకర్తలతో అనుబంధం పెరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ బిగాల పేర్కొన్నారు. పూసలగల్లీ బాలాజీ భవన్ వద్ద 34, 44, 46, 47వ డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, దురదృష్టవశాత్తూ కార్యకర్త మరణిస్తే రూ.2 లక్షల బీమా సౌకర్యం కల్పించమన్నారు. నగరానికి మణిహారంగా ఐటీ హబ్ నిలుస్తుందని పేర్కొన్నారు. నగరంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి గ్రామీణ యువులకు ఉపాధి అందించాలని ఐటీహబ్ నిర్మిస్తున్నామన్నారు. యువతకి వృత్తి నైపుణ్యం లో శిక్షణ కల్పనకు న్యాక్ భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. నగర ప్రజలు ఆహ్లాదకరంగా సేద దీరడానికి రఘునాథ చెరువు వద్ద సకల హంగులతో మినీ ట్యాంక్ బండ్ నిర్మిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి మంచి నీటి సరఫరా చేశామన్నారు. గడిచిన ఎనిమిదేళ్లలో నగరాన్ని పచ్చని చెట్లతో అందమైన సెంటర్ మీడియన్ లతో సుందరంగా తీర్చిదిద్దామన్నారు. నిజామాబాద్ అభివృద్ధి చూసిన సీఎం కేసీఆర్ రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. సంక్షేమ పథకాలు అమలులో భాగంగా ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు,వృద్ధులకు వికలాంగులుకి ఆసరా పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మేయర్ ఆకుల సుజాత, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్ష-కార్యదర్శులు సిర్ప రాజు-యెనుగందుల మురళి, 34వ డివిజన్ కార్పొరేటర్ బురుగుపల్లి కల్పన, నుడ డైరెక్టర్ మల్లేష్ గుప్తా, 44వ డివిజన్ కార్పొరేటర్ బైఖాన్ సుధ మధు,మాజీ కార్పొరేటర్ లు, కొండపాక జ్యోతి రాజేశ్, జెండా బాలాజీ చైర్మ న్ జాలిగం గోపాల్, నుడా డైరెక్టర్ రాజేంద్ర ప్ర సాద్, గోల్ హనుమాన్ చైర్మన్ నీలగిరి రాజు,46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, 47వ డివిజ న్ కార్పొరేటర్ మృదుల అరుణ్ నవీద్ ఇక్బల్ బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



సిరికొండ : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఐకేపీలో వీవోఏలుగా పనిచేస్తున్న వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం ఎదుట వీఓఏలు నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలిపారు. కనీస వేతనం, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వేతనాలను మా ఖాతాల్లోనే జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి సున్నపు స్వామి, మండలాధ్యక్షుడు మూన్‌సింగ్, భాస్కర్, రాంచందర్, వినోద్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌ను సందర్శించిన సునీతా లక్ష్మారెడ్డి

నిజామాబాద్ సిటీ : జిల్లా జనరల్ ఆస్పత్రిని సోమవారం రాత్రి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలు బాగున్నాయని సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్‌ను ప్రసంశించారు. సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి, కార్పొరేటర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.